క్లుప్తంగా

అల్ఫోర్స్‌లో మాక్ పోలింగ్



ఓటు వినియోగించుకుంటున్న విద్యార్థులు

భైంసాటౌన్: పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత తెలియజేసేందుకే మాక్ పోలింగ్ నిర్వహించినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

భైంసాటౌన్: విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ అన్నారు. పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో గురువారం విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉన్నారు.

పూర్వవిద్యార్థుల చేయూత



నోట్‌బుక్‌లతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో 2008–09లో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థులు.. ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు చేయూతనిచ్చారు. సుమారు రూ.60 వేల విలువైన స్టడీ మెటీరియల్, నోట్‌బుక్‌లు, పెన్నులు, జామెట్రీ బాక్స్‌లు, తదితర స్టేషనరీ సామగ్రిని అందించారు. పూర్వ విద్యార్థులను హెచ్‌ఎం బచ్చు వెంకటరమణ అభినందించారు. ఉపాధ్యాయులు భూమేశ్వర్, రాజేశ్వర్, ప్రభాకర్, రమేశ్, రాజేందర్, సురేశ్, శేషాద్రి తదితరులున్నారు.

కడెంలో భారీ వర్షం



కురుస్తున్న వర్షం

కడెం: మండలకేంద్రంతోపాటు మండలంలోని కొండుకూర్, కన్నాపూర్, పాండ్వపూర్ తదితర గ్రామాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. కొన్ని రోజులుగా భారీవర్షాలు లేక రైతులు బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ వర్షంతో చెరువులు, కుంటలు నిండుతాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

కుక్కల బెడద నివారించాలని వినతి

మామడ: మండల కేంద్రంలో కుక్కల బెడదను నివారించాలని కోరుతూ గురువారం పలువురు గ్రామస్తులు ఇన్‌చార్జి ఎంపీడీఓ లింబాద్రికి వినతిపత్రం అందించారు. గ్రామంలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ పలువురిపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయని మునీర్, ఆశన్న అన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీవో తెలిపారు.

బాబా ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు పూజలు నిర్వహించారు. మధ్యాహ్న హారతిలో పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీసుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

గుంత పూడ్చివేత



గుంతను పూడ్చిన అధికారులు

సాక్షి స్పందన

సోన్: మండలంలోని పాక్‌పట్ల నుంచి గాంధీనగర్ వెళ్లే మార్గంలో రోడ్డుపై ప్రమాదకర గుంత ఏర్పడింది. దీనిపై ఈనెల 17న సాక్షిలో ప్రమాదకర గుంత పూడ్చరూ శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు గురువారం గుంతను పూడ్చివేశారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది తొలగిందని రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఊరూరా రుణమాఫీ సంబరాలు

- పాలకుల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకుల క్షీరాభిషేకం



భైంసాలో..



కడెంలో క్షీరాభిషేకం చేస్తున్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, నాయకులు



తానూరు: దౌలతాబాద్‌లో..



నర్సాపూర్(జి)లో..



కుంటాలలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ముధోల్‌లో మాజీ ఎమ్మెల్యే, నాయకులు..



సత్తన్‌పల్లిలో క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు



నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట..



బాసరలో..



పెంబి: పోచంపల్లిలో ర్యాలీ తీస్తున్న గిరిజనులు

భైంసాటౌన్: పట్టణంలోని బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు గురువారం రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావుపటేల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. శంకర్ చంద్రే, రాంచందర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, వినోద్, తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించి రాహుల్‌గాంధీ, సీఎం, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు దయానంద్, నిమ్మల రమేశ్, కార్యదర్శి షబ్బీర్‌పాషా, నాయకులు శంకర్, సురేశ్ తదితరులున్నారు.

పెంబి: మండలవ్యాప్తంగా రైతులు, కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించి సీఎం, ఎమ్మెల్యే బొజ్జు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు స్వప్నిల్‌రెడ్డి, శంకర్, రమేశ్, రాజన్న, భీమన్న, స్వామి, దేవేందర్‌రెడ్డి, వెంకటేశ్, రాజు ఉన్నారు.

ముధోల్: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు నారాయణ్‌రావు పటేల్ మాట్లాడారు. ఏవో భాస్కర్, టీజేఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు వినోద్‌సింగ్, అఫ్రోజ్ ఖాన్, శ్రీనివాస్‌గౌడ్, పోశెట్టి, మక్బూల్ ఉన్నారు.

కుంటాల: మండల కేంద్రంలో సీఎం, డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి నాగేశ్వరరావు, మంత్రి సీతక్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. జుట్టు అశోక్, సింగిల్‌విండో చైర్మన్ సట్ల గజ్జారాం, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేష్, బుచ్చన్న, లక్ష్మణ్, అశోక్‌రెడ్డి, మహేందర్, రమణగౌడ్, బక్కయ్య, హైమద్ పాల్గొన్నారు.

బాసర: మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు మమ్మయి రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని దౌలతాబాద్ రైతువేదిక వద్ద రైతులు, కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్, బాశెట్టి రాజన్న, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుండలిక్, మాధవ్‌రావుపటేల్, పీఏసీఎస్ చైర్మన్ నారాయణరావుపటేల్ ఉన్నారు.

కడెం: మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్ యాదవ్ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు భవాని, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రమేశ్ వర్మ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శంకర్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్, రమేశ్, రాజు, వాజీద్ ఖాన్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో సీఎం, డిప్యూటీ సీఎం,, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, మంత్రి సీతక్క చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేశ్, రమేశ్, మ్యాదరి సుధాకర్, అజీమ్, ఉమామహేశ్వర్, సోము, రాము పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట రాహుల్ గాంధీ, సీఎం చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజర్ హుస్సేన్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు జునైద్ మెమన్, కౌన్సిలర్లు ఇమ్రాన్ ఉల్లా, పోశెట్టి, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ మతిన్, గణేశ్, నవీద్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్, ఈటెల శ్రీనివాస్, లింగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రవి, నరేశ్‌రెడ్డి, రమేశ్ తదితరులున్నారు.

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు

ఖానాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రైతు సంక్షేమం సాధ్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం మండలంలోని సత్తన్‌పల్లి రైతువేదికలో ఆ పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు ఎమ్మెల్యేతో పాటు నాయకులు క్షీరాభిషేకం చేశారు. అంతకముందు రైతులతో రైతువేదికలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దయానంద్, శ్రీనివాస్, సంతోష్, రాజేందర్, వెంకాగౌడ్, మజీద్, సత్యం, శంకర్, గంగాధర్, గంగనర్సయ్య, రాజునాయక్, లక్ష్మీపతిగౌడ్, అధికారులు తదితరులున్నారు.

ఎదురెదురుగా బైక్‌లు ఢీ.. ఒకరికి గాయాలు

లోకేశ్వరం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గురువారం ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఒకరు గాయపడ్డారు. ఎస్సై సక్రియనాయక్ వివరాల ప్రకారం.. మండలంలోని పోట్‌పల్లి గ్రామానికి చెందిన సాయినాథ్ పని నిమిత్తం తన బైక్‌పై దేగాంకు బయలుదేరాడు. కన్కపూర్‌కు చెందిన ముత్యం తన బైక్‌పై లోకేశ్వరం వెళ్తూ వేగంగా జూనియర్ కళాశాల సమీపంలో సాయినాథ్ బైక్‌ను ఢీకొట్టాడు. అతడికి తీవ్రగాయాలవడంతో స్థానికులు గమనించి నిర్మల్ పట్టణ ఆస్పత్రికి తరలించారు. సాయినాథ్ సోదరుడు కాశీనాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ముగిసిన ఏకాదశి వేడుకలు

కుంటాల: మండలంలోని ఓలా శ్రీ విఠలరుక్మాబాయి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు గురువారం ముగిశాయి. ఉదయం కాగడ హారతి, శ్రీ విఠలరుక్మాబాయి దేవతామూర్తులకు అర్చన, అభిషేకం, హారతి అనంతరం తీర్థప్రసాదం అందించారు. గందె పరివార్ కుటుంబసభ్యులు గ్రామస్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గందె రాజ్ కుమార్, గందె ప్రవీణ్ కుమార్, గందె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించండి

ముధోల్: రైతులు పంట సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని ముధోల్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఇ.నర్సయ్య అన్నారు. గురువారం ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. వరి నాటు సమయంలో వారం రోజుల ముందు గుంట నారుమడికి 400గ్రాముల కార్బోఫ్యురాన్ 3జీ గుళికలు ఇసుకలో కలిపి చల్లాలన్నారు. అదే విధంగా పత్తి సాగులో ఎకరాకు 25కిలోల యూరియా, 10కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను విత్తిన 20, 40, 60, 80 రోజులకు మొక్కల మొదల్లో పడేలా వేయాలని పేర్కొన్నారు.

చిక్కిన 8 కేజీల ఆలుగు



చేపతో జాలరి గంగాధర్

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి గ్రామ సమీపంలోని గోదావరి నదిలోకి గురువారం చేపల వేటకు వెళ్లిన ధర్మోరకు చెందిన గంగాధర్ అనే జాలరి వలకు 8 కేజీల ఆలుగు చేప చిక్కింది. పెద్ద ఆలుగు చేప చిక్కడంతో జాలరి ఆనందం వ్యక్తం చేశారు. దీనిని తిలకించేందుకు స్థానికులు తరలి వచ్చారు.

రైతువేదికల వద్ద పండుగ వాతావరణం



సోన్‌లో క్షీరాభిషేకం చేస్తున్న రైతులు



కుభీర్‌లో పాల్గొన్న రైతులు



సారంగపూర్‌లో ..



మామడ: పరిమండల్ రైతువేదికలో..



లోకేశ్వరంలోని రైతువేదిక వద్ద..

సోన్: మండల కేంద్రంలోని రైతువేదికలో సీఎం ప్రసంగాన్ని రైతులు వీక్షించారు. మొదటి విడతలో మండలంలోని 1023 మంది రైతులకు రుణమాఫీ వర్తించిందని ఏడీఏ విజయ్‌బాబు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. కృష్ణప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మోహినొద్దీన్, తోట సాయన్న, రాంరెడ్డి, వెంకాయి శ్రీనివాస్‌రెడ్డి, రాజనర్సింహారెడ్డి, గంగారెడ్డి, కాంతయ్య, వ్యవసాయాధికారులు అంబాజీ, అశోక్, రజనీ ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని రైతులు సారంగపూర్ రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం ప్రసంగం వీక్షించారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఏవో రాజశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీఓ తిరుపతిరెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని రైతువేదికలో సీఎం ప్రసంగాన్ని రైతులు వీక్షించారు. ఏఈఓలు గణేశ్, భాగ్యలక్ష్మి, రమ్య పాల్గొన్నారు.

కుంటాల: మండల కేంద్రంలోని రైతువేదికలో సీఎం ప్రసంగాన్ని రైతులు వీక్షించారు. మాజీ జెడ్పీ చైర్మన్ జుట్టు అశోక్, సింగిల్‌విండో చైర్మన్ సట్ల గజ్జారాం, నోడల్ అధికారి మహేశ్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, బుచ్చన్న, లక్ష్మణ్, బక్కయ్య పాల్గొన్నారు.

మామడ: మండలంలోని పరిమండల్ రైతువేదిక వద్ద రైతులు, కాంగ్రెస్ సంబురాలు నిర్వహించారు. ఏనుగు లింగారెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ రఫీ, శ్రీనివాస్, సంతోష్, నర్సారెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: మండలకేంద్రంలోని రైతువేదికలో రైతులు, కాంగ్రెస్ నాయకులు సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. ఏవో వికారుద్దీన్, ఏఈవోలు రమేశ్, సాయినాథ్, నారాయణ, రాజు, నాయకులు బంక బాబు, కె.హన్మాండ్లు, సాహెబ్‌రావ్, మాజీ సర్పంచ్ ఉత్తమ్ తదితరులు ఉన్నారు. కుభీర్ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. జావెద్‌ఖాన్, విలాస్, సతీశ్ తదితరులు ఉన్నారు.

బాసర: మండల కేంద్రంలోని రైతువేదికలో సీఎం ప్రసంగాన్ని మండలంలోని రైతులు, కాంగ్రెస్ నాయకులు వీక్షించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్ దేశాయ్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌రావు, మల్లయ్యయాదవ్, జలీల్, భోజా రాం పటేల్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండల కేంద్రంలోని రైతువేదికలో సీఎం చిత్రపటానికి రైతులు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ మండల కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, ఏవో గణేశ్, ఏఈవోలు మౌనిక, ఉమేశ్, భూమేశ్, నర్సారెడ్డి, నర్సింగ్‌రావు, కపిల్, దత్తురాం, సాయన్న, నర్సయ్య ఉన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



రాంనగర్‌లో పరిశీలిస్తున్న ఎంపీవో రత్నాకర్‌రావు

పెంబి: సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని కోసగుట్ట, రాంనగర్, యాపలగూడ గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది దోమల నివారణ మందు స్ప్రే చేస్తున్న తీరు ఆయన పరిశీలించి మాట్లాడారు. పాతటైర్లు, పరిసరాల్లో ఉన్న నిల్వ నీటిని పారబోయాలని స్థానికులకు సూచించారు. కార్యదర్శులు రాజు, కమ్రాన్, సిబ్బంది ఉన్నారు.

ముధోల్: వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముధోల్ ప్రభుత్వాసుపత్రి వైద్యుడు మల్లికార్జున్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. జ్వరం వస్తే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

గ్రామాల్లో అమ్మమాట– అంగన్‌వాడీ బాట



తానూరు: మాట్లాడుతున్న సూపర్‌వైజర్ అనిత



లక్ష్మణచాందలో ర్యాలీ తీస్తున్న చిన్నారులు

తానూరు: మండలంలోని ఎల్వి, హిప్నెల్లి గ్రామాల్లో గురువారం కొనసాగుతున్న అమ్మమాట– అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నర ఏళ్లు దాటిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని సూచించారు. ఈసారి అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసిన చిన్నారుల వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సులోచన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో 'అమ్మమాట అంగన్‌వాడీ బాట' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులతో వీధుల్లో ర్యాలీ తీశారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోశ్, అంగన్‌వాడీ టీచర్లు చంద్రాణి, చంద్రకళ, ఉపాధ్యాయుడు మురళి తదితరులున్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గురువారం అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. వీధుల్లో అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులతో కలిసి ర్యాలీలు తీశారు. రెండున్నర ఏళ్లు దాటిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మీనా అన్నారు. గురువారం మండలంలోని కన్కపూర్‌లో అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యతోపాటు చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కేంద్రాలకు పంపి వారి భవితకు పునాదులు వేయాలని కోరారు. గ్రామ కార్యదర్శి సుప్రియ, అంగన్‌వాడీ టీచర్లు ప్రభ, చందర్‌రాణి ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దిలావర్‌పూర్: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. మండల కేంద్రానికి చెందిన నాగరాజు పటేల్ సీఎంపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కట్కం రాజా రెడ్డి, అర్గుల రమణ మాట్లాడుతూ సీఎంపై వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కోడె నవీన్, బొల్లా దయాకర్ తదితరులు ఉన్నారు.

కొత్తచట్టాలపై అవగాహన

కుంటాల: కొత్త చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఎస్సై వి.రజనీకాంత్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రజలకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగంతో కలిగే అనర్థాలు, రోడ్డు నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏఎస్సైలు దేవ్‌రావు, రాందాస్, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



కుంటాల పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న పోలీసులు

భైంసాటౌన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం పట్టణంలోని గోశాలలో మొక్కలు నాటారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బి. గంగాధర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎస్సై వి.రజనీకాంత్ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం కుంటాల పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయన సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎస్సైలు దేవ్‌రావు, రాందాస్, పంచాయతీ కార్యదర్శి రాజబాపు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానం పొందిన ఉపాధ్యాయులతో పలువురు

కడెం: మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ పంచాయతీ పరిధిలోని పెత్తర్పు ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులను సన్మానించారు. బదిలీపై వెళ్లిన భీమలింగం, ప్రతాప్, చిన్నయ్యతోపాటు బదిలీపై పాఠశాలకు వచ్చిన గంగారాం, స్వామిలను మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి రమాదేవి, కారోబార్ మహేందర్, వెంకటేశ్, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీ, సుమలత తదితరులున్నారు.